# 'పొగేకో'

ఈ మధ్య చిన్న పనిమీద పొరుగూరు వెళ్లాల్సొచ్చింది. రాత్రి పన్నెండింటికో బస్సెక్కితే తెల్లార్జామునకు దిగొచ్చు... అక్కడ పని చూసుకుని రాత్రి బస్సెక్కితే ఆ మర్నాడు ఉదయానికంతా కర్నూల్లో ఉండొచ్చు... అనుకొని మధ్యరాత్రి శరీరం లోపల్నించీ బయటనించీ వెచ్చబరుచుకున్నా... బస్టాండులో ఓ అరగంట అసహన నిరీక్షణ... హైదరాబాద్ నించీ వచ్చే బస్సులో సీటు దొరికింది.. కిటికీ పక్క సీటు... నా పక్కన సీటు కూడా ఖాళీయే. నేను కూచున్న కాసేపటికే భారీకాయం వచ్చి... నన్ను కిటికీవేపుకి దాదాపు తోసి మిగిలిన సీటు నాక్రమించుకొంది... మనిషి ఓ నూటపాతిక్కిలోలుంటాడు... బట్టతల.. బుర్రమీసాలు భీకరంగా ఉన్నాడు... ఓ సూట్కేసూ ఓ నాలుగు సంచులూ అతని లగేజీ... సూట్కేసును పైన ఇరికించాడు... ఎదుటి సీటు కిందకి రెండు సంచులు కుక్కాడు... మిగిలన్న రెండు సంచులూ ఐల్ (AISLE) లో పెట్టేశాడు... ప్యాసింజర్లు అటూ ఇటూ తిరగాలంటే ఆ సంచుల్ని గెంతి దాటాల్సిందే... నేను కిటికీ మూలకొదిగి పోయాను... విండో షట్టరులోంచీ తల బయటకు పెట్టి ఆస్మాపేషెంటులాగా గాలి పీల్చుకోసాగాను.

బస్సు కదిలింది. ఊరి పొలిమేరలు చేరుకోగానే ప్యాసింజర్లు ఒక్కోరూ గ్లాసు షట్టర్లు లాగడం మొదలైంది. నాపక్క భీకరాకారం 'షట్టరుముయ్యి' అంది ఎలాంటి సంబోధన లేకుండా... నేను వినిపించనట్టు నటిస్తూ కూచున్నాను.. కాస్సేపు చూసి ఆ భీకరాకారుడు నా మీదకి ఒంగి రెండు వేళ్లతో షట్టర్ని లాగి ఠపీమని మూసేశాడు.. 'సల్లగ సలిగాలి కొడ్తాండ్లా.. పడిశాలు పట్టిసస్తాయి' మళ్లీ సంబోధన లేకుండా అన్నాడు... నేను కిక్కురుమనలే... కాస్సేపటిక లాగే కునుకుపట్టింది... ఉన్నట్టుండి మెలకువ ముక్కుకి ఏదో ఘాటువాసన... పక్కకి చూశా... భీకరాకారం ముఖం ముందు ఓ నిప్పుకణిక మెరిసింది... మళ్లీ గుప్పున ఘాటు... అర్థమైంది... 'భీకరాకారం బీడీ కాలుస్తోంది... ఆ పొగకంపు భరించరానంతగా ఉండి ఊపిరి తీసుకోవడం కష్టంగా అనిపించింది. షట్టరు తెరవడానికి ట్రై చేశా.. ఉహూ... భారీకాయుడు ఎంత బలంగా వేశాడో... అది మిల్లీ మీటరు కూడా కదల్లేదు... ఇంతలో బస్సాగింది.. బస్సులో లైట్లు వెలిగాయి... డ్రైవరు తలమీద ఎర్రటి అక్షరాలతో 'పొగ త్రాగరాదు' అనుంది... పక్కన భీకరాకారం బీడీని నిలువు రాడుకు నలిపి

కింద పారేసి నావైపు చూసి పెద్దమీసాలు కదిలేలా ఓ నవ్వు నవ్వింది... నేను భయం భయంగానే

"బీ... బీడీ" అన్నాను...

"బీడీ గావల్నా? యింద మంగుళూరు బీడీలే" అని బీడికట్ట నావేపుకు చాచాడు.

"కాదన్నా బీడీపొగ ఇబ్బందిగా వుంది" ధైర్యం చేసి అన్నా...

'అట్నా సర్లేబా కాల్సన్లే" దయతల్చినట్టని... బీడీకట్టను జేబులోకి వేసుకున్నాడా పెద్దమనిషి...

గవర్నమెంటు బహిరంగ స్థలాల్లో, రైళ్లల్లో, బస్సులో, ఆఖరికి సినిమాల్లో, టీవీల్లో కూడా పొగ తాగడం నిషేధిస్తూ జారీచేసిన ఆర్డరు గుర్తొచ్చింది. అదెంత వివాదం పుట్టించిందో కూడా గుర్తొచ్చింది.

నిజమే కదండీ. ఇప్పటికీ ఎప్పటికి ఆల్‌టైం హిట్టు సినిమా దేవదాసు... ఆ సిన్మాలో నాగేస్సరావు చేతిలో వ్యాటూ, నోట్లో సిగరెట్టూ లేకుండా అసలూహించగలమా...! ఈ మధ్య ఓ పత్రికలో మన చాచా నెహ్రూ మహాశయులు జామ్మని సిగరెట్టు వెలిగించు కుంటున్న ఫొటో ఒకటి ప్రచురితమైంది.

పొగాకు మీదా మందు మీదా వచ్చే ఎక్సైజు ఆదాయం లేకపోతే ప్రభుత్వాలు నడుస్తాయా... సర్సరే నన్ను కరుణించి ఈ భీకరాకారుడు మళ్లీ బీడీ వెలిగించలేదండీ.

ఇది రాస్తోంటే ప్రముఖ సాహితీవేత్త ఆచార్య తిరుమల రామచంద్ర తన పుస్తకం 'సాహితీ సుగతుని స్వగతం'లో రాసిన వ్యాకం గుర్తొచ్చింది. ఆ వ్యాసం 'బుద్ధునికి ము...... నించే ఉన్న ధూమపానం' అన్నది వ్యాసంలో కొన్ని భాగాలు ఇక్కడ తెల్సుకుందాం... ఎందుకంటే ఆ పుస్తకం .... దగ్గరా ఉండదు. లేదూ కొందామన్నా దొరకదు. దొరికినా ఈ పుస్తకం (విపుల)...... పెట్టేసరికి మీకు ఆసక్తి నశించిపోతుంది అందుకన్నన్నమాట.

నిజానికి పొగాకు కథ అంత విస్తృతి గుంటుందనీ... అంత చరిత్ర కలిగుంటుంది శ్రీరామచంద్రగారి వ్యాసం చదివింత.... తెలిసొచ్చింది... భాషల్ని... చరిత్రల్నీ ఆయనంత లోతుగా అధ్యయనం చేసినవారు అరుదు. పక్క పేజీల్లో వెలిసిన శ్రీ చేరా లాంటివాళ్లు ఒకళ్లో యిద్దరో... సరే రామచంద్రగారి మాటల్లో పొగాకు విషయంకొద్దాం...

'అమెరికాలో పుట్టి పెరిగి విశ్వవిభజన చేసిన దీని రకాలు 50కి పైగా ఉన్నాయి. దీన్ని 'నికోటియానా' అని ఫ్రాన్సులో పూ..... అనేవారు... దీన్ని ఫ్రాన్సుకు తెచ్చిన ... కోట్ అనే అతని గౌరవార్థం ఈ... పెట్టారు, నికోటియానా రుస్తికా... మెక్సికో మొక్క; నికోటియానా తబాకమే ఫోర్నియాది... ఈ తబాకమ్... టొబాకో అనీ, తమూఖూ

అనీ రకరకాలుగా మారింది. తంబాక్– అరబ్బీ, తన్‌బా పార్సీ, తమకూ – సింధీ. తమాక్ – బెంగాల్, తంబాకు, హొడసొప్ప – కన్నడం. పుగై... ఎళిం, పొగాకు, పుగాకు – తెలుగు.

నికోటియానా రుస్తికా, తబాకం ....శంలో విరివిగా పండేవి... ఇప్పుడు వర్జీనియా పంట హెచ్చింది.. కొలంబస్... యాయుల ద్వారా హనీ (శాన్ సాల్వడార్) స్థానికులు పొగతాగడం చూశారని చెప్పుతారు. అక్కడ వాళ్లు. తాటాకు చుట్టలో పొగాకు వేసుకుని తాగేవారట ... మొక్కను 'కోహిబా' అనీ, కాలుతున్నదాన్ని 'టబాకో' అనీ వ్యవహరించేవారని కొందరు... మరికొందరు పొగాకు పేరు... హోజా' లేక 'కోహొబా' అని, దాన్ని కాల్చే గొట్టం పేరు 'టోబాకో' అని అన్నారు.

'వై' ఆకారం గల గొట్టంలో పంగలు రెండూ ముక్కులో పెట్టుకునేవారనీ, కింద గొట్టంలో పొగాకు కాలుతుండేదనీ యింకెవరో పేర్కొన్నారు. అమెరికాలో దీనికి రకరకాల పేర్లు... మెక్సికోలోనే 'పేటమ్', 'పేటన్', 'ఈటల్' అనే పెరూలో 'సాయ్రీ' అని అనేవారు...

పొగాకుకు సంస్కృతంలో 'కలంజం' అని పేరు. హిందీ విశ్వకోశంలో దీనిని కలంజం అంటారని, భారతీయులకు చాలాకాలం క్రితమే తెలుసుననీ స్పష్టపరిచారు. శబ్దార్థ చింతామణి కలంజం=తమాఖూ సూరతీ అని అర్థమిచ్చి, విష్ణు సిద్ధాంత సారావిళిలోని

కలంజసం వేష్టన ధూమ పానాత్
స్వాదాంత్ర శుద్ధిః ముఖరోగహాని:
కఫఘ్న మామజ్వర హాని కృచ్ఛ
గాంధర్వ విద్యా ప్రవణ్ణి కాసేవ్యం॥

అనే శ్లోకాన్ని ఉదహరించింది.

నిజానికి కలంజమంటే గంజాయి అని అర్థం...

తథాగతుని కాలంలోనే వినయ పిటకం మహావగ్గలో శిష్యుల ప్రశ్నలకు సమాధానాలిలా ఉంటాయి.

శీర్షతాపం కలిగితే? తల మీద నూనె పెట్టుకోవాలి. నస్యకర్మ, ధూమపానం చేయాలి. వర్తిగా ధూమపానం చేయాలి... గొంతులో మంట పుడితే? చిలుముతో తాగాలి. చిలుములు పాడైతే? వాటికి మూతలు పెట్టాలి... చిలుములు చేత్తో పట్టుకు వెళ్లడానికి యిబ్బందైతే... వాటిని వేలాడదీయడానికి బంధన సూత్రం కట్టాలి.

సంస్కృత సాహిత్యంలో ధూమవర్తిపానం రోగ నివారణకూ, విలాసం కోసమూ ఆచారమైనట్టు ప్రమాణాలు ఉన్నాయి. తారాపీడుడు 'సరిపీత ధూమవర్తిః' (ధూమపానం చేసి) విశ్రాంతి తీసుకున్నట్లు కాదంబరిలో ఉంది. అసలు పొగ ఎలా పీల్చాలి. గొట్టాల కొలత లెలా ఉండాలి అన్న విషయాలు మనకు ఆధారాలతో సహా కనిపిస్తాయి..."

ఇలా పుగాకు వెనక ఎంత కథ వుందో.. అంతెందుకండీ మన పెద్దలే తమ పాత్రలతో

'ఖగపతి అమృతం, తేగా
భుగభుగమని పొంగి చుక్క భూమిని రాలెన్
పొగ చెట్టై జన్మించెన్
పొగతాగని వాడు దున్నపోతై పుట్టున్' అని అనిపించలేదా..

ఏదేమైనా బస్సు ప్రయాణంలో ఆ భీకరాకారుడి బీడీ నాచేత ఈ వ్యాసం రాయించిందంటే అది ఘాటైందే కదండీ.●